


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# వైఎస్ఆర్ కడప

సోమవారం 14 జూలై 2025

పేజీలు - 08



# వైద్యపరీక్షల పేరుతో దందా!

## రక్తం పీల్చుతున్న ల్యాబరేటరీలు

- నిర్వాహకులు..వైద్యులు మిలాఖత్
- కార్పొరేట్ ఆసుపత్రుల్లో దోపిడి
- జిల్లాలో ప్రతినెల రూ.8 కోట్లకుపైగా వ్యాపారం
- స్పందించని వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు

కడప బ్యూరో - మేజర్ న్యూస్

జ్వరం వస్తే రక్తపరీక్షలు.. కడుపునొప్పి వస్తే మలం పరీక్షలు.. దగ్గు వస్తోందంటే ఉమ్మి పరీక్ష, ఎక్సరే.... ఆయాసం అంటే ఈసీజీ స్కానింగ్.. తలనొప్పిగా ఉందంటే సిటీ స్కాన్.. పొట్ట ఉబ్బరంగా ఉందంటే ఎండోస్కోప్..... ఇలా పరీక్షలు లేనిదే వైద్యులు రోగ నిర్ధారణ చేసే పరిస్థితి లేదు. రోగి నాడీ చూసి రోగం ఏమిటో ఇట్టే చెప్పే వైద్యులు ఉన్నా ల్యాబ్‌లో పరీక్షలు, రిపోర్టులను పరిశీలించనిదే చికిత్సను అందించడంలేదు. వైద్యులకు అందించే ఫీజుల కన్నా భారీ మొత్తంలో ఈ ల్యాబ్ పరీక్షలకు ఖర్చు అవుతోంది. ఇందులోనూ వైద్యులు కూడా కమీషన్ల రూపంలో భారీ మొత్తాలను ఆశిస్తుండటంతో ఆయా ల్యాబ్ నిర్వాహకులు వైద్యులతో ఒప్పందాలు కుదుర్చుకుని రోగుల రక్తాన్నే కాదు.. నగదునూ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. అయినా వైద్యశాఖలో స్పందన లేదు. రక్తపరీక్షా కేంద్రాలు తమకు సంబంధం లేదన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. దీంతో ల్యాబ్ నిర్వాహకులు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది.

మారుతున్న వాతావరణ పరిస్థితులు, జీవన శైలి కారణంగా ప్రతి ఒకరు అంతుచిక్కని రోగాల బారిన పడుతున్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా వ్యాదులొస్తున్నాయి. చిన్న జలుబు చేసినా.. దగ్గు వచ్చినా.. జ్వరం చేసినా ఆసుపత్రులకు పరుగులు పెడుతున్నాం. దీన్ని అవకాశంగా చేసుకుని కొంత మంది డాక్టర్లు, వైద్యసిబ్బంది, ల్యాబ్ నిర్వాహకులు ఇలా ప్రతి ఒక్కరు దోచుకోవడం మొదలు పెట్టారు.

**దీనికి తోడు చాలా మంది డాక్టర్లు పూర్తి స్థాయిలో వైద్యపరీక్షలు చేయడం, రోగులను చూడటమే మానేశారు. ఆసుపత్రికి వెళ్ళగానే, సమస్య ఏమిటో చెప్పకుండానే ల్యాబ్ పరీక్షలకు చీటీలు రాయించేస్తున్నారు. దోపిడీ మొదలవుతుంది. కార్పొరేట్ స్థాయిలో నిర్వహించే ఎండోస్కోపీ వంటి పరవీక్షలు పక్కన పెడితే సాధారణ రక్తపరీక్షల్లోనే రోగుల రక్తం తాగేస్తున్నారు.**

జిల్లా వ్యాప్తంగా 500లకుపైగా రక్త పరీక్షలు నిర్వహించే ల్యాబ్‌లు ఉన్నాయి. అందులో 100 వరకు కార్పొరేట్ ఆసుపత్రులకు అనుబంధంగా ఉన్నాయి. వీటిలో ఒక్కో ల్యాబ్‌లో వివిధ రకాల పరీక్షల పేరుతో రోజూ రూ.20వేల నుంచి రూ.30 వేల వరకు కూడా వసూలు చేస్తుంటారు. 300 ల్యాబ్‌లలో ఒక్కోదానిలో రోజుకు రూ.4-5 వేల వరకు పరీక్షల పేరిట వసూలవుతాయి. మరో 100 ల్యాబ్‌లలో రోజుకు రూ.500 నుంచి వెయ్యి వరకు రక్త పరీక్షలు పేరిట వసూలు వేస్తారు. ఈ లెక్కన మిగతా 2పేజీలో

| నిర్ధారణ పరీక్ష | చేయాల్సినది | చేస్తున్నది |
|---|---|---|
| హిమోగ్లోబిన్ | 45-100 | 200-300 |
| హెచ్ఐవీ | 100-150 | 250-300 |
| హెచ్‌బీఎస్ | 50-75 | 150-250 |
| షుగర్ | 50-75 | 250-300 |
| సిరం క్రియేషన్ | 40-70 | 200-250 |
| యూరిన్ | 50-75 | 150-250 |
| డెంగ్యూ | 250-300 | 2500 |
| ప్లేట్లెట్ | 150-200 | 500-700 |
| మలేరియా | 100-150 | 300-350 |

కూటమి ప్రభుత్వంలోనే

# సుపరిపాలన సాధ్యం

మంత్రి గొట్టి పాటి రవికుమార్



బద్వేల్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో కూటమి భాగస్వామ్యమైన తెలుగుదేశం పార్టీతోనే సుపరిపాలన సాధ్యమని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇంటింటికి సుపరి పాలనలో భాగంగా ఆదివారం కాశి నాయన కాశి నాయన మండలంలోని బాలయ్య పల్లి గ్రామంలో మంత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక తెలుగుదేశం పార్టీతోనే సుపరిపాలన రాష్ట్రానికి చేకూరుతుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని బాలయ్య పల్లె గ్రామానికి మంత్రి గొట్టిపాటి రవి, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి రితీష్ కుమార్ రెడ్డిలు సందర్శించారు ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలను సుపరిపాలన గూర్చి అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా మంత్రి గొట్టిపాటి రవి తాలూకా ఇన్చార్జి రితీష్ రెడ్డిలు మాట్లాడుతూ తల్లికి వందనం పేరుతో ..మిగతా 2పేజీలో

ప్రజా సంక్షేమమే కూటమి

# ప్రభుత్వం లక్ష్యం

పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి



5లో

ఎరువుల ధరలకు

# రెక్కలు

## పంట సాగుకు భారం
## సేంద్రీయంవైపు వెళ్ళని రైతులు




రాజుపాళెం, మేజర్‌న్యూస్: ప్రధానంగా రసాయినిక ఎరువులు విత్తందే పంట సాగు చేయలేని రైతుల పరిస్థితి వాటిధరలు పెరిగి పోతుండడంతో ఎటు పాలు పోనీ స్థితిలో రైతులు ఉన్నారు మరోవైపు పకృతి కరుణించకవర్షపు చినుకు రాలక ఆకాశం వైపు చూస్తున్న రైతాంగానికి పురుగు మందులు, రసాయనిక ఎరువుల ధరలు చుక్కలు కనిపిస్తున్నాయి ఖరీఫ్ పంట సాగులోపత్తి మొక్కజొన్న పసుపు వరి .. మిగతా 3పేజీలో

# వైద్య పరీక్షల పేరుతో దందా!

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి నెల 8 కోట్ల రూపాయలకు పైగా రోగుల నుంచి వసూలు చేస్తున్నారు. ఒక్క కడపలోనే 250కి పైగా రక్తపరీక్షా కేంద్రాలు ఉండగా, వీటిలో 80శాతం ఆసుపత్రులకు అనుబంధంగా ఉన్నవే. వివిధ పరీక్షల పేరుతో వైద్యులకు పర్సంటేజీ రూపంలో అందే మొత్తం భారీగానే ఉంటోంది. అవసరం లేకపోయినా హిమోగ్లోబిన్ పరీక్ష, కొలస్ట్రాల్, షుగర్, కిడ్నీకు సంబంధించి బ్లడ్ యూరియాతో పాటు హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. చేసేది లేక రోగులు కూడా పరీక్షలు చేయించుకుంటున్నారు. మరో వైపు ల్యాబ్‌లలో టెక్నీషియన్ కోర్సులు పూర్తి చేసిన వారే రక్త పరీక్షలు చేయాలి. ఇందులో అనుభవం ఉన్న వారు పెద్ద స్థాయి పరీక్షలు చేయాలి. అయితే ఎటువంటి కోర్సు చేయని వారు కూడా కొంత అనుభవంతో పరీక్షలు చేస్తున్నారు. ఈపరీక్షల ఫలితాలలో అనేక పొరపాట్లు నమోదవుతున్నాయి. ఈ రిపోర్టుల ఫలితాలతో వైద్యులు చికిత్స చేస్తుండటంతో మరో వ్యాధికి గురి కావాల్సి వస్తోంది. ఇటీవల కొత్తగా రక్త పరీక్ష ఫలితాల పేపర్లు రోగుల చేతికి ఇవ్వటం లేదు. వారిని సిఫార్సు చేసిన నర్సింగ్ హోంకు, డాక్టర్లకు వాట్సప్ చేస్తున్నారు. ఇదేమని అడితే డాక్టర్‌కు వాట్సప్‌లో పంపామని, మీ నెంబర్ చెప్పండి మీకు వాట్సప్ చేస్తామని నిర్వాహకులు చెప్పడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. రక్తం, గళ్ల పరీక్షల రిపోర్టులన్ని ఇలాగే ఇస్తున్నారు.

**నిబంధనలు ఇలా..**

రక్తపరీక్షా కేంద్రాలు ఏర్పాటుకు తప్పనిసరిగా వైద్య ఆరోగ్య శాఖ అనుమతులు పొందాలి. ఆయా కేంద్రాలలో ఎలాంటి పరీక్షలు నిర్వహిస్తారో రాతపూర్వకంగా తెలియజేయాలి. అలాగే ఏఏ పరీక్షలు నిర్వహిస్తున్నారో కూడా బోర్డులు ఏర్పాటు. చేయాలి. ఏఏ పరీక్షలకు ఎంత నగదు వసూలు చేస్తారో తెలియజేయాలి. పారామెడికల్ శిక్షణ పూర్తి చేసుకున్న వారు మాత్రమే నిర్ధారణ పరీక్షలు చేయాల్సి ఉంది. ప్రతి ఐదేళ్లకోసారి తప్ప నిసరిగా రిజిస్ట్రేషన్ పునరుద్ధరించుకోవాలి. కానీ సగానికి పైగా ల్యాబ్‌లలో అర్హులైన పారామెడికల్ సిబ్బంది ఉండరు. ఒకే వ్యక్తి రెండు మూడు ల్యాబ్స్‌లో పని చేస్తుంటాడు. ల్యాబ్‌కు ఎటువంటి బోర్డులు ఉండవు. సంధులు..గొంధుల్లో చిన్న ఇరుకు గదుల్లో ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. అయినా అధికారులకు పట్టడం లేదు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఈ ల్యాబ్‌లు తమకు పట్టవన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఏవైనా ఫిర్యాదులు అందితే తప్ప వారిలో చలనం ఉండదు. నిరంతరం తనిఖీలు ఇక దేవుడెరుగు.

**కొన్నింటికే అనుమతులు..**

జిల్లావ్యాప్తంగా 500లకు పైగా రక్త పరీక్ష కేంద్రాలు ఉండగా, కేవలం 100కు పైగా మాత్రమే అనుమతులు ఉన్నట్లు వైద్య ఆరోగ్య శాఖ వెల్లడిస్తోందీ. కడపతో పాటు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, బద్దేల్, మైదుకూరు, పులివెందులలో కొత్తగా ఈ కేంద్రాలు పట్టుకొస్తున్నా వీటిపై పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టమొచ్చినట్లు నగదు వసూలు చేస్తున్నారు. గుర్తు వచ్చి నప్పుడు మాత్రమే వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దాడులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. జిల్లాలో ఎన్ని ల్యాబ్‌లు కొనసాగుతున్నాయో కూడా వైద్యఆరోగ్య శాఖ అధికారులకు స్పష్టంగా తెలియదంటే వారి పనితీరు అంచనా వేయవచ్చు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ఆదివారం పులివెందుల మున్సిపాలిటీలోని ఇస్లాంపురం, ఓల్డ్ కరెంట్ ఆఫీసు బ్యాక్ సైడ్ ఏరియాలో పర్యటిస్తూ ప్రజలకు ఇంటి వద్దకు వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సుపరిపాలనను, అలాగే రాష్ట్రంలో పులివెందుల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పులివెందుల మున్సిపాలిటీ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 25 సంవత్సరాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు



కమలాపురం, మేజర్‌న్యూస్ : మండలం పరిధిలోని పెద్దచెప్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000 – 2001 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళన సభలో ఆదివారం ఒకే చోట కలిశారు. నాటి విద్యాబోధన నేర్పిన గురువుల సమక్షంలో వేడుకను జరిపారు. అనంతరం విద్యార్థులు స్నేహ పూర్వకంగా పలకరింపులతో స్కూలు ప్రాంగణం సందడి నెలకొంది విద్యార్థులందరూ గురువులను సత్కరించారు.

## పద్మ ప్రతిభ జాతీయ అవార్డు అందుకున్న రవికళ్యాణ్




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మనం ఫౌండేషన్ 9వ వార్షికోత్సవం 2025 వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, కవిసమ్మేళనంలో ప్రతిభ కనపరిచినందుకుగాను పద్మప్రతిభా జాతి అవార్డుతో ఆదివారం హైద రాబాద్ కళావేదికపై భూమిరెడ్డి రవికళ్యాణ్‌కు ఘన సత్కారం జరిగింది. ఈ సందర్భంగా భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ శ్రీ బాలశివయోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, అటానమస్ సాహిత్య డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గాను, శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ జాన్ సెక్రటరీ ఉంటూ కళా, సామాజిక సేవ రంగాలలో అటు విద్యార్థులకు సమాజంలో ప్రజానీకానికి అవగాహన కల్పిస్తూ అనేది కార్యక్రమాలు చేయడం జరుగుతుందని విద్యార్థులను దేశభక్తి స్ఫూర్తిదాయకంలో నడిపించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. హైదరాబాదులోని కళా సేవకు అంకితమైన ప్రపంచ రికార్డు పొందిన సంస్థ శ్రీ త్యాగరాయగాన సభలో భూమిరెడ్డి రవికళ్యాణ్‌కు పద్మ ప్రతిభ జాతీయ అవార్డుతో, సర్టిఫికెట్,మెడల్‌తో ప్రముఖుల మధ్య ఘన సత్కారంలభించడం ఎంతోసంతోషదాయకమని తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలోనే సుపరిపాలన సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)



ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు అలాగే దీపం పథకం కింద అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు చొప్పున రాష్ట్రంలో సుమారు 2006 ఒక కోట్ల బడ్జెట్ కేటాయించిందని అలాగే ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నామని 24 అన్న క్యాంటీన్లను పునరుద్ధరణ చేసామని ఎన్టీఆర్ భరోసా పింఛన్ల క్రింద వృద్ధులకు వితంతువులకు 4000 రూపాయలు దివ్యాంగులకు కృషి వ్యాధిగ్రస్తులకు 6000 రూపాయలు కిడ్నీ కాలేయం తలసిమియా బాధితులకు పదివేల రూపాయలు పూర్తి వైకల్యం ఉన్నవారికి 15000 రూపాయలు వంతెన మొత్తం 65 లక్షలు కోట్ల రూపాయలు లబ్ధిదారులకు ఇస్తున్నామని అన్నారు అదేవిధంగా రైతు సంక్షేమం వరకు కేంద్రంతోపాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభించామన్నారు నిరుద్యోగ యువతకు డీఎస్సీ, పోలీస్ శాఖలు లో 16,347 పోస్టులు నియామకాలు చేపట్టామన్నారు అదేవిధంగా పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల ఉద్యోగ కల్పనకు ఒప్పందాలు జరిగాయన్నారు అదేవిధంగా నిరుద్యోగుల కోసం రాష్ట్రంలో హెచ్సిఎల్ డైకిన్ ఎల్జీ టిసిఎస్ గూగుల్ తదితర కంపెనీలను రాష్ట్రానికి తెచ్చామని ,ముందు ముందు ఎన్నో అభివృద్ధి కార్య క్రమాలు చేపడతామని వారన్నారు. అవే కాకుండా ఎస్సీ వర్గీకరణ చేపట్టామన్నారు బీసీ సంక్షేమం సంక్షేమం క్రింద 2025 2026 సంవత్సరానికిగాను 47,456 కోట్లు కేటాయించామని, గుంతలు లేని రోడ్లు కొరకు 86 కోట్లు వ్యయం చేసామని జాతీయ రహదారుల విస్తరణ కొరకు 78,295 కోట్లతో పనులు చేపడుతున్నామని గుంతలు లేని రహిత రోడ్లే లక్ష్యంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నామన్నారు. రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మహిళా సంక్షేమం డాక్రా మహిళలకు 28 వేల కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని 13 శాతం నుండి 11 శాతానికి వడ్డీ తగ్గించి శ్రీనిధి ద్వారా 4500 కోట్ల రుణాలు కేటాయించామన్నారు .సురక్షిత ఆంధ్ర ప్రదేశ్ కొరకు రౌడీ షీటర్లు స్మగ్లర్లపై కఠిన చర్యలు గంజాయి డ్రగ్స్ నేరాలపై ఉక్కు పాదం మోపేందుకు ఒక కమిటీని నిర్ణయించామని వారు తెలిపారు .రైతులకు ఇబ్బంది లేకుండా 68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణ కూడా చేపట్టామని ఆయన అన్నారు ఇప్పటికైనా వైయస్సార్సీపి పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీలు చేపడుతున్న మంచి కార్యక్రమాలను చూసి ఓర్వలేక పార్టీపై బురద చల్లుతున్నారు అన్నారు .ఇవన్నీ చేసినవి వారికి కంటికి కనిపించని వారు పేర్కొన్నారు నిజాలు ఇప్పటికైనా వైయస్సార్సీపి నాయకులు తెలుసుకోవాలని ముందు ముందు కూడా తెలుసుకోవాలని టిడిపి ప్రభుత్వం ఇక 20 సంవత్సరాలు ఉంటుందని కంచుకోటగా ఉన్న టిడిపిని ఎవరు ఏమి చేసుకోలేరని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకుడు రవీం ద్రారెడ్డి పాపిరెడ్డి కృష్ణయ్య పోరుమామిళ్ల డీసీసీ బ్యాంకు మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ కల్లూరు కృష్ణారెడ్డి టిడిపి నాయకులు రమణయ్య సుబ్బయ్య భారీ సంఖ్య లో టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఉచితంగా బ్రిడ్జ్ టు బ్రిల్లియన్స్ సర్టిఫికెట్ కోర్సు




**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఒక అరుదైన అవకాశాన్ని అందిస్తోందని ప్రిన్సిపాల్ పి. నారాయణ రెడ్డి తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ జులై 14 నుండి 28 వరకు రెండు వారాల పాటు ఉచితంగా నిర్వహించే "బ్రిడ్జ్ టు బ్రిల్లియన్స్" సర్టిఫికేట్ కోర్సు ద్వారా విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్, అనలిటికల్ స్కిల్స్, కంప్యూటర్ ప్రాథమీకాలు, జీవన నైపుణ్యాలలో శిక్షణ పొందవచ్చు నన్నారు. ఈ కోర్సు ప్రత్యేకతలలో భాగంగా ఆంగ్ల భాషా నైపుణ్యాలపై శిక్షణ, గణితం పై అనలిటికల్ స్కిల్స్ అభివృద్ధి, కంప్యూటర్ ప్రాథమికాలు, జీవన నైపుణ్యాలు (సాఫ్ట్ స్కిల్స్) ద్వారా వ్యక్తిత్వ వికాసం ఉపయోగపడుతుంది. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు మెరుగైన ఉద్యోగ అవకాశాలకు తగిన నైపుణ్యాలను పొందగలుగుతారని కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ కూడా అందజేయబడుతుందన్నారు. కావున మైదుకూరు నియోజకవర్గంలోని ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఆసక్తిగల వారు తగిన వివరాలతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సంప్రదించాలని సూచించారు.

## పేదల పెన్నిది విద్యా ప్రదాత డాక్టర్ రంజన్ బాబు పుట్టినరోజు వేడుకలు




**కలసపాడు, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కడప జిల్లా పరిసర ప్రాంతాల సామాజిక కార్యకర్తలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర సంక్షేమ కార్యదర్శి, బాస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఒద్దెపోగు యోహాను, ఆంధ్ర ప్రదేశ్ దళిత వేదిక జిల్లా అధ్యక్షుడు చిన్న ఓబిగాండ్ల ఓబయ్య,, తదితరులు, కలసపాడు ఏరియా కో ఆర్డినేటర్ ఓసూరి రాజు ఆధ్వర్యంలో కార్డ్స్ సంస్థ వ్యవస్థాపకులు విద్యా ప్రదాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమ సమాజ నిర్మానకుడైన మా దళితజాతి విద్యాప్రదాత,మాఅభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్న డాక్టర్ పి. రంజన్ బాబు మాస్టర్ కు జన్మదినాన్నిపురస్కరించుకుని మా జాతీ యొక్క ఆనిముత్యం అభివృద్ధి దాత డా. రంజన్ బాబుకు కడప జిల్లా దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలతో పాటు ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బాల బాట విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## విందు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం ఎర్రసాల గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠా జరిగి 41 రోజులు పూర్తయిన సందర్భంగా గాజుల పల్లె హరిచంద్ర రెడ్డి, కల్లూరి దశరథరామిరెడ్డి, సుబ్బారెడ్డి, కల్లూరి రాజమోహన్ రెడ్డి, మాలాద్రి, తిరుపాల, శేషయ్య ల ఆహ్వానం మేరకు విచ్చేసి తేనేటి విందులో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్సీ తో పాటు మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి,వైస్ ఎంపీపీలు సీఎం భాష, రాజశేఖర్, జడ్పిటిసిలు ముత్యాల ప్రసాద్, గురువి రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు క్లాస్ 1 కాంట్రాక్టర్ పంగా గురివి రెడ్డి, మాజీ జెడ్పి టిసి శారదమ్మ, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు రామ సుబ్బారెడ్డి, గాజు ల పల్లె రవిచంద్ర రెడ్డి, చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకు లు రామిరెడ్డి, పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, ఓబుల్ రెడ్డి, కొని రెడ్డి, మాల కొండ య్య, పుల్లయ్య, వెంకట సుబ్బారెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, టేకురుపేట సర్పంచ్ కల్లూ రి రమణారెడ్డి, సర్పంచ్ జనార్దన్ రెడ్డి,కల్లూరి సుబ్బారెడ్డి, వెంగల్ రెడ్డి, సురేం ద్రారెడ్డి,ఎంపీటీసీ ఇషాక్, మాజీ ఎంపీటీసీ రామిరెడ్డి, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పొదిలి మస్తాన్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి, పార్టీ నాయకుల తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో సందడే సందడి

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప శిల్పారామం లో సాంస్కృతిక కళా వేదిక పైన డ్రీమ్ మీడియా సుజాత వారి బృందం వారు శాస్త్రీయ నృత్యాలు, పల్లె జాన పదాలు, సినీ నృత్యాలతో ప్రేక్షకులను అల్లరించారు. పాటలు: గోదారి గట్టుమీద రామచిలకవే, రాను రాను బొంబాయికి, హిందీ హిందీ సాంగ్ లతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శిల్పారామం పరిపాలన అధికారి కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించారు.ఆదివారం సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించేందుకు ప్రజలు తరలివచ్చారు.

## కడుపునొప్పి తాళలేక మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలం నల్లపురెడ్డి పల్లె గ్రామానికి చెందిన సరితాల రహమత్ (24) భర్త కొమ్మద్ది అల్లా బాషా, అను ఆమె గత కొంతకాలం నుండి కడుపు నొప్పితో బాధపడుతూ ఉండినట్లు ఆ బాధను తట్టుకోలేక జీవితంపై విరక్తి చెంది 07.07. 2025వ తేదీన రాత్రి 11:40 గంటలకు గడ్డికి వాడే పురుగుల మందు ను తాగినట్లు చికిత్స కొరకు పులివెందులలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా అక్కడ చికిత్స పొంది తిరిగి 11/7/2025వ తేదీన రాత్రి మెరుగైన చికిత్స కొరకు హైదరాబాదులోని అపోలో ఆసుపత్రికి తీసుకొని పోయినట్లు అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతిచెందిందని ఆదివారం ఫిర్యాదు ఇవ్వగా పులివెం దుల పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి సిఐ హాజీవలి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం

### రోడ్డుకు అడ్డంగా పడిపోయిన ట్యాంకర్



**వల్లూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వల్లూరు గణే ష్ పురం బస్టాండ్ సమీపంలో ఏ ఓబాయపల్లి దగ్గర కడప-తాడ పత్రి జాతీయ రహదారిపై సిమెంట్ లోడుతో వెళ్తున్న ట్యాంకర్ లారీ రోడ్డుకు అడ్డంగా పడిపోయింది ఆదివారం చీకటి పడుతున్న సమ యంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది ప్రమాదవశాత్తు అదుపుతప్పి కింద పడిపోయిన సిమెంట్ ట్యాంకర్ లారీ సంఘటనలో ఎలాంటి ప్రమాదం జరగలేదు ఈ సంఘటనలో జాతీయ రహదారిపై ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది, వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న సంఘటన స్థలా నికి చేరుకుని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండాచేశారు, రోడ్డుకు అడ్డం గా పడిపోయిన సిమెంట్ ట్యాంకర్ లారీని క్రేన్ల సహాయంతో బయటికి తీసేందుకు సహాయక చర్యలు చేపట్టి సుమారు గంటన్నర సేపటికి తీశారు..

### ప్రతిరోజూ భోజనం తర్వాత

# మజ్జిగ తాగుతున్నారా!

### అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మజ్జిగ భారతీయ ఆహార సంస్కృతిలో ముఖ్యమైన భాగం. భోజనం తర్వాత మజ్జిగ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది శరీరానికి శక్తిని అందించడంతో పాటు జీర్ణవ్యవ స్థను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా కడుపు సమస్యలు తగ్గుతాయి, శరీర వేడి నియంత్రిస్తుంది. మజ్జిగలో జీలకర్ర పొడి, తేనె, మిరియాల పొడి కలిపి తాగితే అదనపు ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. మజ్జిగలో ప్రొబయోటిక్స్ ఉండడం వల్ల పేగు ఆరోగ్యం మెరుగవుతుంది. ఇవి మంచివిధమైన బ్యాక్టీరియాను పెంపొందించి ఆహారాన్ని సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. భోజనం తర్వాత మజ్జిగ తాగడం గ్యాస్, అపచయం వంటి సమస్యలను తగ్గిస్తుంది. మజ్జిగ తాగడం వల్ల చర్మానికి మెరుపు అందిస్తుంది. ఇది లోపల నుండి చర్మాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుం ది. మజ్జిగ శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో సహాయపడుతుంది. భోజనం తర్వాత మజ్జిగ తాగడం గర్భిణీ స్త్రీలు లేదా ఎక్కువ వేడి పనులు చేసే వారికి చాలా ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగలో ఉండే పానీయాలు, జీరకాలు శరీరంలోని హానికరమైన టాక్సిన్లను బయటకు తీసివేయడంలో సహాయపడతాయి. ఇది కాలేయం, మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. మజ్జిగ తక్కువ కొవ్వును కలిగి ఉంటుంది. కాబట్టి ఇది భారం పెరగకుండా శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. ముఖ్యంగా డైట్ చూసుకునే వారు మజ్జిగను తీసుకోవడం ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం. భోజనం తర్వాత మజ్జిగ తాగడం గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. మజ్జిగలో ఉండే పోషకాలు రక్తపోటు స్థాయిలను నియంత్రిస్తాయి. ఇది హృదయానికి మేలు చేస్తుంది మరియు గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మజ్జిగలో క్యాల్షియం, విటమిన్ డిలు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఎముకల బలానికీ ఆరోగ్యానికీ అవసరం. మజ్జిగను ప్రతిరోజూ తాగడం వలన ఎముకల సమస్యలు, ఆస్టియోపొరోసిస్ వంటి వ్యాధులు దూరంగా ఉంటాయి. పూర్వీకులు పెద్దలు ఎక్కువగా మజ్జిగ తాగేవారు. అందుకు వారికి అప్పుడు రోగాలు కూడా దరిదాపుల్లో వచ్చేవి కాదని పెద్దలు చెప్పేవారు. ప్రతి ఒక్కరూ భోజనం తర్వాత మజ్జిగ తీసుకోవాలని తెలుపుతున్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో స్వామివారి మాస కళ్యాణ మహోత్సవం



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** లోక ప్రసిద్ధిగాంచిన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాముల వారి మఠం నందు శ్రీవారి భక్తుల కోరిక మేరకు ప్రతిమాసము (నెలలో) శుద్ధ ద్వాదశి రోజున శ్రీమాతా గోవిందమాంబా సమేత జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వాముల వారి మాస కల్యాణ మహోత్సవములను నిర్వహించుటకు శ్రీ స్వామివారి అనుజ్ఞ అయివున్నది. ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ,మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలియజేశారు. తొలి మాసకల్యాణ మహోత్సవ కార్యక్రమమును శ్రీ స్వామి వారి కుటుంబ సభ్యులు,ఉభయ దాతలు మరియు శ్రీస్వామివారి భక్తులచే శ్రీ విశ్వావసు నామసంవత్సర శ్రావణ శుద్ధ ద్వాదశి బుధవారము తేది 6-8-2025 ఉదయం 9గ ల నుండి నిర్వహించబడును.కావున ఈ లోకకల్యాణ, విశ్వ శాంత్యర్థము నిర్వహించబడుచున్న ఈ మాస కల్యాణ కార్యక్రమ మహోత్స వములలో భక్తులందరూ పాల్గొని శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని .తదుపరి ప్రతి మాసములో శుద్ధ ద్వాదశి రోజున శ్రీ స్వామివారి మాస కల్యాణ -హోత్సవ కార్యక్రమములు నిర్వహించబడును. ఈ కల్యాణ మహోత్సవములో శాశ్వత ఉభయదాతలుగా చేరుటకు రూ. 1,00,000/-లు (ఒక లక్ష రూపాయలు) నిర్ణయించడము జరిగింది.కావున భగవత్ భక్తాదులు శాశ్వత ఉభయ దాతలుగా చేరి స్వామివారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము.శ్రీ స్వామి వారి కల్యాణ మహోత్సవములో పాల్గొనదలచిన దంపతులు రూ. 2,116లు చెల్లించి ముందుగా మీ పేర్లు నమోదు చేసుకొనగలరు,పాల్గొన్న దంపతులకు శేషవస్త్ర బహుకరణ, లడ్డు ప్రసాద వినియోగము జరుగును,కల్యాణ సమయములో చదివింపులు సమర్పించిన వారికి తలంబ్రాల అక్షతలు అందించబడును. **గమనిక** :శాశ్వత ఉభయ దాతలుగా చేరదలచినవారు నేరుగా గాని (లేదా) క్రింద కనబరచిన మఠము అకౌంట్ నెంబర్లు నందు ధనమును డిపాజిట్ చేసి మఠము వారికి తెలిపి అచ్చు రశీదును పొందగోరుచున్నాము.

## ప్రజలతో మమేకం.. భద్రతకు భరోసా



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశించారు. ఎస్పీ ఆదేశాలతో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా పోలీసు అధికారులు జిల్లా వ్యాప్తంగా వాహ నాల తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేని వాటిని ఆర్సిలు లైసెన్సులు లేని అనుమానితులను విచారించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలని సూచించారు, వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన, కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కార్ల డ్రైవర్లు సీటు బెల్టు తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

## ఎరువుల ధరలకు రెక్కలు

(మొదటి పేజీ తరువాయి)

పంటలకు ఎక్కువగా పంట సాగులో పలు దఫాలుగా రసాయనిక ఎరువులు చల్లాల్సి వస్తోంది రబీపంట సాగులో ప్రాంతంలో విస్తారంగా వేల ఎకరాల్లో శనగ పంట సాగు చేస్తారు తప్పనిసరిగా పంటసాగుకు ముందే ఎకరాకు రెండు బస్తాలు ఎరువులు విత్తందే దిగుబడులు రాని పరిస్థితి మినుము జొన్న పంటలు కూడా బీడు భూముల్లో ముందుగా రసాయనిక ఎరువులను విత్తుకుంటారు ఆ తర్వాత వర్షానికి రైతులు పంట సాగు చేస్తారు మరోవైపు యూరియా డిఏపి కొరత ఏర్పడడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు డీఏపీ యూరియా ధరలు స్థిరంగా ఉన్న మిగతా రసాయనిక ఎరువుల ధరలు పెంచినట్లు సమాచారం ఇంకా వ్యవసాయ అధికారులకు పెరిగిన ధరల సమాచారం లేదని చెబుతున్నారు పెరిగిన ధరలను బట్టి చూస్తే పటాస్ 50 కేజీల బస్తా ప్రస్తుతం రూ.1535 ఉండగా కొత్త ధర రూ. 1800 అదేవిధంగా 14-35-14 పాత ధర రూ.1700 ప్రస్తుతం రూ.1800 అంతే కాకుండా 10-26-26 ధర రూ.1470 కొత్త ధర రూ.1800 అలాగే 20-20-013 పాతధర రూ.1300 కొత్తధర రూ.1350 రసాయనిక ఎరువుల ధరలు పెరిగాయి28-28-0 రసాయనికఎరువులు పాతదర ధర రూ. 1700 అయినా ఎక్కువ ధర అప్పటికే నమోదయింది, ఎరువుల దుకాణాలలో ఇప్పటికే స్టాక్ ఉన్నందువల్ల కొత్త స్టాకుఈ ధరలు వర్తిస్తాయని తెలుపుతున్నారు శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ జీవన ఎరువులు వాడాలని రైతులకు సూచిస్తున్న ఆచరణలో సాధ్యం కావడం లేదు రైతాంగాన్ని ప్రభుత్వాలు పురుగుమందులు రసాయనిక ఎరువులరహిత పంటలు పండించేందుకు పకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న ఆచరణలో అది సాధ్యం కావడం లేదు. పురుగు మందులు రసాయనికి ఎరువులు లేకుండా పంటలు సాగు చేయలేమని రైతులు అంటున్నారు.

# తమ ఆస్తులను కాపాడాలని మంత్రి లోకేష్‌కు వినతి



**కడప - మేజర్‌న్యూస్:** కడప మామిళ్ళపల్లి పంచాయితీ లోని చిన్న ముసల్ రెడ్డిపల్లి గ్రామంలోని తమ పూర్వీకుల ఆస్తులను కొంతమంది అన్యాక్రాంతం చేస్తున్నారని, తప్పుడు పత్రాలతో కబ్జా చేస్తున్నారని, ఆ భూములను కాపాడాలని వంటేరు శ్రీనివాసరావు ఇటీవల మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఆ మేరకు వినతిపత్రం సమర్పించారు. వంటేరు శ్రీనివాసరావు తెలిపిన వివరాలను పరిశీలిస్తే.. మా పెద్దలు సంపాదించిన చిర, చరాస్తులు మా గ్రామ పరిధిలో ఇప్పటికీ ఉన్నాయి. ఇంతవరకు ఎవ్వరికి విక్రయింపులు జరపలేదు. మా తండ్రిగారైన వంటేరు చిన్న సుబ్బరాయుడు నుండి మాకు సంక్రమించిగ అనుభవిస్తున్నాము. అయితే మామిళ్లపల్లె పొలం సర్వే నంబర్ 39లో 12 ఎకరాల పైబడి మా అబ్బ వంటేరు చెన్నప్ప నుండి తన తండ్రి చిన్న సుబ్బరాయుడు వరకు ఆ భూమి సాగు చేయడం, జొన్న, ఉలవ, పెసర, శొద్ద వర్షాధార పంటలు సాగు చేయడం జరిగింది. మా అబ్బ వ్యవసాయం మీద ఆధారపడి, కొడుకును బి.ఎ. వరకు చదివించడంతో ప్రభుత్వ ఉద్యోగం రావడంతో, ఉద్యోగరీత్యా వేరు ప్రాంతాలకు వెళ్లడం జరిగింది. మా అబ్బ పరమపదించడంతో చెరువు కింద భూములు కౌలుకు ఇవ్వడం జరిగింది. వర్షాధారంతో పండే సర్వే నంబర్ 39 లోని 12 ఎకరాలు పైబడిన భూమిని ఖాళీగా ఉంచి, పన్నులు చెల్లించడం జరిగింది. పన్ను రసీదులు కొన్ని ఇప్పటికి మావద్ద ఉన్నాయి. ఎన్టీ రామారావు అధికారంలోకి రావడం, కూత వేటు దూరంలో తెలుగు గంగ ప్రాజెక్టుల కార్యాలయాల సముదాయము, ఉద్యోగస్తులకు క్వార్టర్స్ ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి దిశగా పయనించింది. మా తండ్రి ఉద్యోగరీత్యా నెల్లూరు, తదితర ప్రాంతాలలో నివాసం ఉండడం వల్ల మాభూమి సర్వే నంబర్ 39 లో నకిలీ అనుబంధ పత్రాలు సృష్టించి, మండల తాసిల్దార్ కార్యాలయం సీలు, తాసిల్దార్ సంతకంతో నకిలీవి సృష్టించి, మూడు సెంట్లు, ఐదు సెంట్లు ఇలా విక్రయాలు జరపగా కొన్ని నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ విషయాన్ని తెలుసుకొని నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారిని విచారించగా అనుబంధ పత్రాలతో కొనుగోలు చేసినట్లు తెలిసినది. ఇదే విషయాన్ని మండల తాసిల్దార్ గారిని కలిసి అడగగా మాకు, ఆ భూమికి ఎటువంటి సంబంధం లేదని ఎండార్స్మెంట్ ద్వారా తెలిపారు. ఏమి చేయాలన్నా ఆలోచనలో ఉండగా తమరు యువ గళం పాదయాత్ర ద్వారా కడపకు చేరుకోగా తమరి దృష్టికి తీసుకురాగా, అధికారంలోకి రాగానే కబ్జాదారుల నుండి భూమిని విడిపించి, హక్కుదారులకు స్వాధీనం చేస్తామని తమరు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి తమ భూమిని తమకు స్వాధీన పరుస్తారని ఎదురు చూస్తూనే ఉన్నాం. తమరు దయ తలచి మాభూమిని కబ్జాదారుల నుండి విడిపించి మాకు అప్పగిస్తే, జీవితాంతం తమరికి రుణపడి ఉంటామని వంటేరు శ్రీనివాసరావు మంత్రి లోకేష్ దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## శ్రవణ నక్షత్రం సందర్భంగా శ్రీనివాస కల్యాణ మహోత్సవం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: శ్రవణ నక్షత్రం, ఆషాఢ బహుళ తదియ సందర్భంగా ఆదివారం శంకరాపురం గ్రామంలోని శ్రీ విజయవెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం శ్రీనివాస కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం కోలాటం, పల్లకీ సేవ, ఊరేగింపు, చివరగా అందరికీ అన్న ప్రసాదం అందజేశారు. ఈ మహోత్సవానికి యెద్దుల మనోహర్ రెడ్డి, కుమారుడు శివ తేజరెడ్డి సహకారం అందించారు.

## నరకయాతనంగా చలమారెడ్డి పల్లి రోడ్డు

**ఏళ్లు గడుస్తున్నా గుంతల రోడ్డుపై రాకపోకలు**

**ప్రయాణికుల అవస్థలు పట్టించుకోని అధికారులు**



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** నగర పరిధి లోని చలమారెడ్డి పల్లి ప్రధాన రోడ్డు గుంతల మయంగా మారి ఏండ్లు గడుస్తుంది. మరమ్మతులు మరవడంతో మరింత అధ్వానంగా మారి నరకమార్గాన్ని తలపిస్తుంది. బైపాస్ రోడ్డు నుండి బండి కనుమ వరకు మధ్యలో కాస్త సిసి రోడ్డు ఏర్పాటు తప్పితే, అంతా కుంతల మయమైన రోడ్డు, నిత్యం ఈ రోడ్డు మార్గాన బండి కనుమ ఆవలి వైపు నుండి ఆటోలు, ద్విచక్ర వాహనాలు, ప్రైవేటు పాఠశాలల బస్సుల రాకపోకలు తప్పనిసరి. రోడ్డు పూర్తిగా అసౌకర్యంగా మారినా పట్టించుకునే నాథుడే లేదని వాహనదారులు పెదవి విరుస్తున్నారు. రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని , ఆటోలు సాంకేతిక లోపాలు ఏర్పడడం వల్ల వేల రూపాయలు లోపాలను సరి చేసుకునేందుకు వెచ్చించాల్సి వస్తుందని, ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితిలో రాకపోకలు కొనసాగించక తప్పడం లేదని, ఆర్థిక బాధలను తెలియపరుస్తున్నారు. వర్షాలు కురిస్తే రోడ్డుపై ఏర్పడ్డ గుంతల్లో వర్షపు నీరు చేరి, రోడ్డు బురదమయంగా మారి, తీవ్ర ఇబ్బందులు తప్పవని, ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీసం రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని పలువురు కోరుతున్నారు.

## ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోండి

**జిల్లా కోఆర్డినేటర్ బోడెల సాంబశివారెడ్డి**



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం ద్వారా నిర్వహించే ఓపెన్ స్కూల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ బోడెల సాంబశివారెడ్డి కోరారు. ఆదివారం పోరుమామిళ్లలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయం నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాల వయసు పైబడిన వారు మరియు చదువు మధ్యలో మానివేసిన వారు అక్షరజ్ఞానం కలిగిన వారు ఓపెన్ స్కూల్ ద్వారా విద్యాభ్యాసం పొందవచ్చు అన్నారు. అలాగే 15 సంవత్సరములు నిండిన వారు ఇంటర్మీడియట్ పరీక్షలు దూరవిద్య ద్వారా రాయ వచ్చుఅన్నారు. సార్వత్రిక విద్యాపీఠం స్థానికంగానే పరీక్ష కేంద్రం కేటాయిస్తుందని తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ఫెయిల్ అయిన వారికి కూడా ఓపెన్ స్కూల్ లో అవకాశం ఉందన్నారు. పదవ తరగతి ఏవైనా ఐదు సబ్జెక్టులతో కోర్సు పూర్తి చేయవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంత మహిళలు, వృత్తి, వ్యాపార రంగాలలో ఉన్నవారు ప్రజాప్రతినిధులు, వివిధ సంఘ సభ్యులు సామాజికంగా వెనుకబడిన వర్గాల వారికి ఓపెన్ స్కూల్ ఒక మంచి అవకాశం అన్నారు. ఓపెన్ స్కూల్లో చేరి విద్యాభ్యాసం చేయాలనుకున్నవారు స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారులు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ లను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా ఓపెన్ స్కూల్ పోస్టర్లను ఆయన పలువురు ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల విద్యాశాఖ అధికారి కొండి శెట్టి, కలసపాడు మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ వలి సర్వ శిక్ష అభియాన్ ఎఎంఒ విజయభాస్కర్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు ముత్తుముల రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు బాలరాజు, పుల్లయ్య, పెద్దిరెడ్డి రమణారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, జయరామ్, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్లు అమర్నాథ్ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు

## అకాశమంటుతున్న ఎరువుల ధరలు

**ధరలు చూసి ఆందోళనలలో రైతాంగం**

**ఇప్పటి వరకు రైతులకు అందని అన్నదాత సుఖీభవ**

**వైఎస్ఆర్సీపి నాయకుడు, యర్రగుంట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ హరిప్రసాద్ రెడ్డి**



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** వ్యవసాయంపై ఆధారపడే రైతాంగం కు రైతుల ధరలు ఆకాశముంటుతున్న తరుణంలో వ్యవసాయం మందకొడిగా సాగే అవకాశం ఉందని, ఎరువుల భారాన్ని తగ్గించాలని వైఎస్ఆర్ సీపీ నాయకుడు ఎర్రగుంట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎర్రగుంట్లలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రసాయనిక ఎరువులు పెంచుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఎరువుల బస్తా ను రూ.50 నుంచి రూ.265 వరకు పెంచిందన్నారు. ఫాటోస్ ఎరువులపై రూ.265, 10-26-26 ఎరువులపై రూ.250 పెరిగినట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్ మొదలైన ఇంత వరకు వర్షాలు పడలేదని, రైతులు లబోదిబో అంటున్నారన్నారు. దీనికి తోడు ఎరువుల ధరలు పెంచడం దారుణమన్నారు. డిమాండ్ లేని సమయంలో పెంచడం ఏమిటని రైతులు ఆవేదన చెందుతున్నట్లు తెలిపారు. అంతేగాక అన్నదాత సుఖీభవ పథకం కింద జమ చేయాల్సిన రైతు భరోసా నిధులు రైతులు ఖాతాల్లో ఇంతవరకు జమ చేయలేదు అన్నారు. రైతును ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఎలాంటి స్పందన లేదన్నారు. ఇంతవరకు నెరవేర్చలేదని మండిపడ్డారు.

## కుల మతాలకు అతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు

**కౌన్సిలర్ బాబుల్**



**కమలాపురం, మేజర్‌న్యూస్:** కుల మతాలకు అతీతంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని కౌన్సిలర్ బాబుల్ తెలిపారు. ఆదివారం నగర పంచాయతీ బీడీ కాలనీ 20 బాత్ లో షైక్ బాబుల్ ఆధ్వర్యంలో సుపరిపాలనకు తొలి అడుగులో భాగంగా డోర్ టు డోర్ క్యాంపెయిన్ టీడీపీ శ్రేణులు. ప్రజల వద్దకు వెళ్లి సంవత్సర కాలంలో ప్రభుత్వం సుపరిపాలనకు తొలి అడుగులో ప్రజలకు చేసిన మేలు.. చేయబోతున్న మంచిని వివరిస్తునారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి.నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు పుత్తా నరసింహ రెడ్డి మరియు ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశం మేరకు సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ ఫలాలను వివరిస్తున్నామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసి దిశగా సాగుతుందన్నారు రాష్ట్రంలో కుటుంబ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల్లో ప్రతిదీ అమలవుతుందనారుప్రజలకు ఏ.ఏ. పథకాలు వర్షిస్తున్నాయి.

## విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**



**బద్వేల్, మేజర్‌న్యూస్:** కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా బద్వేల్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి టిడిపి కార్యాలయ సమావేశ మందిరంలో విద్యాశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదివా రం విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏర్పడిన తర్వాత ప్రజలకు విద్యుత్ వల్ల ప్రజలు ఇబ్బందులు గురికాకుండా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నాణ్యమైన విద్యుత్తును అందించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా బద్వేల్ నియోజకవర్గంలో ఆర్డీఎస్ఎస్ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి రవి కుమార్ భవిష్యత్తులో విద్యుత్ చార్జీలు పెంచే ప్రసక్తే లేదని గత వైసిపి ప్రభుత్వం పాలనలలో విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేసింది అని ఆయన దయ్యబట్టారు. అదే విధంగా గత వైసిపి పాలనలో ఒక్క మెగావాట్ విద్యుత్‌ను కూడా ఉత్పత్తి చెయ్య కుండా విద్యుత్ శాఖపై రూ. 1.30 లక్షల కోట్ల భారాన్ని మోపింది అన్నారు. ప్రస్తుతరాష్ట్ర ప్రభు త్వం గ్రీన్ ఎనర్జీని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందిన్నారు. గ్రీన్ ఎనర్జీకి పవర్ ప్లాంట్‌కు రాయలసీమ ప్రాంతం చాలా అనుకూలమైనదన్నారు. రాయలసీమలో గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది.పెట్టుబడులతో పాటు రాయలసీమ ప్రాంతయు వతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. అదే విధంగా కూటమి 20 లక్షల పీఎం కుసుమ్ కనెక్షన్లను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మెరుగైన విద్యుత్తు అందించేందుకు విద్యుత్ శాఖ అధికారులు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

# దుర్గాదేవి సన్నిధిలో ప్రత్యేక అలంకారంలో అమ్మవారు

**బద్వేల్ మేజర్ న్యూస్** బద్వేల్ పట్టణంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో విరిసిన దుర్గాదేవి ఆలయ సన్నిధిలోఆషాడమాసం ఉత్సవంలో భాగంగా: ఆదివారం ప్రధానార్చ కులు ప్రదీప్ ఆధ్వర్యంలో అమ్మవారిని విశేషాలంకరణలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. ఆలయ పురోహితులు ప్రదీప్ మాట్లాడుతూ అమ్మ వారివి ఎంతో ప్రీతికరమైన మాసములు ఆషాడ మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు మనకున్న సమస్యలు పైదలిగిపోతా యన్నారు. ఆషాడ మాసం సందర్భంగా ప్రతిదినము దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక అలంకారములతో ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మని ఆలయ



ప్రధాన అర్చకులు ప్రదీప్ అమ్మవారిని ప్రత్యేక అలంకారంలో దర్శించుకునేందుకు మహిళ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు కాయా కర్పూర భక్తి శ్రద్ధలతో అనంతరం ఆలయాభివృద్ధి కమిటీ సభ్యులు దర్శి సుబ్బరాజు పబ్బతిచంద్రశేఖర్ వడ్లపూడి నాగభూషణం అశోక్‌కుమార్ సభ్యుల ఆధ్వర్యంలో ఆషాడమాసంలో అమ్మ వారికి ప్రీతికరమైన అలంకారములతో భక్తుల కు దర్శన భాగ్యం కలిగించారన్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు రాకుండా చర్యలు తీసుకొని ఏర్పాటు అందరంభక్తులు దర్శనా నంతరం తీర్థ ప్రసాద అందజేసారు. ఈ కార్యక్రమంలో మహిళా వాలంటీర్లు ఆలయ సభ్యులు పాల్గొన్నారు.

# మైదుకూరు ఏపిఎన్జిఓ అధ్యక్షులుగా గజ్జల చంద్రమౌళి ఏకగ్రీవం

**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు తాలూకా ఏపీ ఎన్జిఓల అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం జిల్లా అధ్యక్షులు బలప నూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రశాంతంగా నిర్వహించారు. ఈ ఎన్నికలలో అసోసియేషన్ అధ్యక్షులుగా గజ్జల చంద్రమౌళిని ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు అధికారిగా జిల్లా ఏపియన్ జీఓ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సహాయ ఎన్నికల అధికారిగా రాజశేఖర్, అబ్జర్వర్ గా జిల్లా కార్యదర్శి రవికుమార్ ఎన్నికలను నిర్వహించారు. కార్యదర్శిగా మాచనూరు రాఘవయ్య , కోశాధికారి లక్కినేని బాబు, ఉపాధ్యక్షులుగా పెంచల్ రెడ్డీ, రాజన్న, గురుప్రసాద్, మేరీ సువర్ణ సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్ వి.సుధ , పద్మావతీ, మునేయ్య, పి.వి.రామ గుప్త, తులశమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బలపనూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ టీంలో ప్రతీ ఒక్కరూ ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని, ఉద్యోగులు ఎదుర్కొనే ప్రతి సమస్యను తనదిగా భావిం




చి వారికి న్యాయం చేయాలని ఆయన ఎన్నికైన సభ్యులను కోరారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్ పాల్గొని ఎన్ని కైన సభ్యులను అభినందించారు. జిల్లానుండి తిమ్మారెడ్డి, బాలపుల్లయ్య, నిత్య పూజయ్య, పద్మనాభం, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం

## ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రమేష్ నాథ్ రెడ్డి




**కడప టౌన్ మేజర్ న్యూస్:** సమాజంలోని వివిధ వర్గాల మేలును కాంక్షిస్తూ లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృతం చేయా ల్సిన అవసరం ఉందని పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సిహెచ్ రమేష్ నాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని మానస ఇన్ సమావేశ మంది రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం వైభవంగా జరిగింది. క్లబ్ అధ్యక్షుడు అనంతబొట్ల వెంకటసుబ్బయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి హాజరైన రమేష్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవలో కడప అన్నమయ్య క్లబ్ కు ఉమ్మడి జిల్లాలోనే మంచి గుర్తింపు రావడం అభినందనీయమన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ సెక్రటరీ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ బాల్యం నుంచే పిల్లలకు తల్లిదండ్రులు సేవా భావం అలవర్చాలన్నారు. పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జె. రామచంద్ర ప్రకాష్ రావు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టామన్నారు. పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ సెక్రటరీ కె. చిన్నపరెడ్డి సభ్యులందరి సహకారంతో సమాజ సేవలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తామన్నారు. నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ఆర్. రంగనాథరెడ్డి మాట్లా డుతూ అవసరార్థులను ఆదుకోవడమే కాక డ్రగ్స్ సామాజిక రుగ్మతల నుంచి యువతను విముక్తి చేయడం, పర్యావరణ పరిరక్షణ లాంటి కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. క్లబ్ అధ్యక్షుడిగా డాక్టర్ ఆర్. రంగనాథరెడ్డి ఉపాధ్యక్షులుగా ఆదూరి శివశంకర్ రెడ్డి, ఎస్ఎండీ బాషా, టీఎస్ గౌరీ శంకర్, కార్య దర్శిగా గునిశెట్టి సాయికుమార్, జాయింట్ సెక్రటరీగా రాఘవేంద్ర వర్మ, కోశాధికారిగా సుబఖ్ తాహిన్, సహ కోశాధికారిగా కొండూరు జనార్ధన్ రాజు బాధ్యతలు స్వీకరించారు. నూకల కళావతి మరో 15 మంది నూతన సభ్యులుగా చేరారు. గునిశెట్టి శ్రీనివాసులు, బోగాల కొండారెడ్డి, వి.గౌరీ శంకర్, దేవతి రవి పాల్గొన్నారు.

# పెన్షనర్స్, ఉద్యోగ, ఉపాధ్యాయ జెఏసి పట్టణ కమిటీ సమావేశం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక నందిని క్లాత్ మార్కెట్ బిసి సంక్షేమ సంఘం కార్యాలయం నందు ఆదివారం పెన్షనర్స్, ఉద్యోగ, ఉపాధ్యాయ జెఏసి పట్టణ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రటరీ వెంకట కృష్ణయ్య యాదవ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఏపి పెన్షనర్స్, ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్ మాదాసు రంగనాయకులు హాజరై ప్రసంగించారు. రంగనాయకులు మాట్లాడుతూ ముఖ్యంగా వచ్చే ఆగస్టు నెలలో విజయవాడలో వేలాది మందితో జరగబోయే మహాసభకు సంబంధించిన సన్నాహక సమావేశమే ఇతని, ఈ మహాసభకు ప్రొద్దుటూరు నుండి పెన్షనర్స్ , ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నయ్య, లెక్చరర్ వెంకట



రాముడు, ధరంకారి భాస్కరరావు, లెక్చరర్ మాచర్ల గౌడ్, ఇడెం లక్ష్మీనారాయణ, మాదాసు మురళి, కాలే దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీకి విద్యార్థి ఎంపిక

## కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలకుచెందిన విద్యార్థి పూనేటి తేజేష్ ఒంగోలు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి అన్నారు. విద్యార్థి పదోతరగతి ఫలితాల్లో 593 మార్కులు సాధించి, టాపర్‌గా నిలిచినట్లు తెలిపారు. విద్యార్థి ఎంపిక పట్ల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిచారు.



# హనుమంత రెడ్డి గురూజీ ఏడవ వర్ధంతి



**పులివెందుల మేజర్ న్యూస్** శ్రీ సరస్వతీ విద్యా మందిరంలో ఉన్న పతంజలి సంపూర్ణ యోగ ప్రచార సమితి యోగ గురువు టీ.హనుమంత రెడ్డి గురూజీ ఏడవ వర్ధంతి సందర్భంగా ఆదివారం ధ్యాన మందిరంలో యోగ సాధకులు ఘనంగా నివా ళులు అర్పించారు. గురూజీ బెంగుళూరు లో గవర్నమెంట్ జాబ్ చేస్తుండేవాడు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ప్రతి ఒక్క మనిషి ఆరోగ్యంగా ఉండాలని యోగ పై అవగాహన కలిగించాలని అనుకున్నారు. హనుమంత రెడ్డి గురూజీ పూర్తిగా జాబ్‌ను వదులుకొని 2006 ఆగస్టులో మొదటిసారిగా పులివెందులకు వచ్చి యోగ నేర్పించారు. 2010లో ఆయన కొరకు శ్రీ సరస్వతీ విద్యా మందిరం పాఠశాలలో ధ్యాన మందిరం దాతల సహకారంతో కట్టించారు. అప్పటి నుండి అనేకమందికి యోగ హీలింగ్ థెరపీ ఆక్యు ప్రెజర్ ద్వారా అనేక జబ్బులు నయం చేశారు. 2018 జూలై 28వ తేదీ ఆయన స్వర్గస్తులైనారు. ఈ కార్యక్రమంలో దేవి రెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గురూజీ సేవలు గొప్పవని ఆయన చాలామందికి పెద్ద పెద్ద నయంగాని అనారోగ్య సమస్యలను ఆయన సరి చేశారని అన్నారు. ప్రస్తుతం యోగ నేర్పిస్తున్న గురూజి శిష్యుడు వెంకట రామిరెడ్డి గురూజీ జీవిత విశేషాలు మరియు ఆయన త్యాగనిరతి గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా రెవిన్యూ ఆఫీసర్ ముని కుమార్ , రాంకో సిమెంట్ రిటైర్డ్ ఎండి నాగరాజు, కడప ఇరిగేషన్ డిపార్ట్మెంట్ (తెలుగు గంగా ప్రాజెక్టు) రిటైర్డ్ సీనియర్ ఇంజనీర్ ద్వారకనాథ్ రెడ్డి, పులివెందుల టెలిఫోన్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఎస్‌డిఓ పుల్లారెడ్డి, దాదాపు 150 మంది యోగసాధకులు పాల్గొన్నారు.

# బీసీ మహిళా ప్రజాప్రతినిధిపై దాడి నీచమైన చర్య

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** కృష్ణా జిల్లా కు చెందిన బీసీ మహిళా ప్రజా ప్రతినిధిపై అధికార పక్ష నాయకులు దాడి చేయడం నీచమైన చర్య అని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన హైదరాబాద్ నుంచి మీడియాతో మాట్లా డుతూ జిల్లా పరిషత్ చైర్మన్ బీసీ మహిళ హారికపై తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు దాడి చేయడం నీచమైన చర్య అన్నారు. జగన్ మంచితనం వలనే తమకు ఈ దుస్థితి దాపురించిందని,వైసీపీ నాయకులపై దాడులు ఆపేందుకు జగన్ డీజీపీ ని కలవాలని తెలిపారు. జడ్పీ ఛైర్మన్ హారికకు అవమానం జరిగిన చోట అవమా నం చేసిన దుండగులను శిక్షిస్తామని చేశారు.

# ప్రజా రంజక పాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్

**చెన్నూరు మేజర్ న్యూస్:** ప్రజా రంజక పాలనే లక్ష్యంగా సంక్షేమం,అభివృద్ధి సమపాళ్లలో నడిపిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ వైసీపీ పాలనలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పాలన కంటే చంద్రబాబు బాబు నాయుడు టీడీపీ ప్రభుత్వం ఏడాది పాలనలో ముఖ్యమైన పథకాలకు డబ్బులు ఎక్కువ ఖర్చు చేసిందని తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కూటమి ఏడాది పరిపాలనలో జరిగిన మంచిని వివరించామన్నారు. పెన్షన్ పెంపు,ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం,తల్లికి వందనం ద్వారా ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికి అమలు,సిమెంట్ రోడ్లు వేయడంతోపాటు ప్రజల సంక్షేమం, అభివృద్ధి, ప్రాజెక్టుల నిర్మాణం, అమరావతి రాజధాని పునరనిర్మాణం, పోలవరం పూర్తి చేయడం, శాంతి భద్రతలు కాపాడడం, విశాఖ ఉక్కును కొనసాగించడం టీడీపీ ప్రభు త్వంలో జరుగుతున్నాయన్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా ఉంటే తెలపాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ బీసీసెల్ జిల్లాఅధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం, మురళి, గుర్రప్ప, భవాని,వీరప్ప పాల్గొన్నారు.

# సమస్యల సుడిగుండంలో కడప ఆర్టీసీ బస్టాండ్

## స్కూటర్ పార్కింగ్ బస్టాండ్‌లో మౌలిక వసతులు కరువు

## కనిపించని స్వచ్ఛ ఆంధ్ర ... ఎంఆర్పి రేట్లకు మించి అమ్ముతున్న తినుబండారాలు

## అద్దె భవనాల టెండర్లలో అవినీతి బట్టబయలు

## డిఆర్సి సమావేశంలో ఆర్ఎంపై ధ్వజమెత్తిన ప్రజాప్రతినిధులు

## ఆర్ఎంను ప్రభుత్వానికి సరెండర్ చేయమని చెప్పిన ఇన్చార్జి మినిస్టర్ సవితమ్మ





**కడప సిటీ మేజర్ న్యూస్.** రాయలసీమ జిల్లాలు నెల్లూరు చెన్నై బెంగళూరు తదితర ప్రాంతాలకు సెంటర్ పాయింట్ గా ఉన్న కడప జిల్లా కేంద్రంలో ని ఆర్టీసీ బస్టాండ్ నుంచి నిత్యం వేలాది మంది ప్రజలు ప్రయాణం కొనసాగిస్తూ ఉంటారు.అయితే బస్టాండ్ ఆవరణం చూస్తే సమస్యలు సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నదని చెప్పవచ్చు. బస్టాండ్ బయట స్కూటర్ పార్కింగ్ కౌంటర్ ఉన్నా కూడా స్కూటర్లు విచ్చలవిడిగా ఎక్కడ పడితే అక్కడ ఉండేలా స్కూటర్లు బహిరంగంగానే పార్కింగ్ చేసి పోతున్న కూడా ఆర్టీసీ ఉన్నత అధికారులు ఏమాత్రం పట్టించుకునే వారి లేరు. భారీ వర్షాలు పడినప్పుడు బస్టాండ్ చుట్టూ వర్షపు నీరు డ్రైనేజీ నీరు బస్టాండును చుట్టుముడుతున్నదని వరద కాలువ త్రవీన ఏమాత్రం వర్షపు నీరు పోవడానికి వీలు లేకుండా ఉన్నదని ప్రయాణికులు వాపోతున్నారు. పచ్చదనం పరిశుభ్రత బస్టాండ్ ఆవరణలో ఎక్కడ కనిపించదు. బస్టాండ్లో గతంలో మూడు ఏటీఎంలు ఉంటే బాడుగ సమస్యతో ఒక ఏటీఎం మాత్రమే పరిమితమైంది అది కూడా 20 రోజులుగా పనిచేయకపోవడంతో షట్టర్ వేసి ఉన్నారు బస్టాండుకు జనరేటర్ సౌకర్యం కూడా లేదు కరెంటు కోతలు రెండో శనివారం తో కరెంటు కోతలు వస్తే బస్టాండ్ అంధకారంగా ఉంటుంది. పసిపిల్లలకు పాలిచ్చే గది కూడా లేదు వైద్యశాఖ అధికారులు ప్రథమ చికిత్స కేంద్రానికి గది అడిగితే ఖాళీలు లేవని ఆర్టీసీ ఆర్ఎం గారు చెప్తున్నారు. విద్యార్థులకు నెలవారి సీజనల్ టికెట్లు ఇచ్చే బస్ పాస్ కౌంటర్ దగ్గర పైన ఉన్న బాత్రూం నుండి నీరు కారి విద్యార్థుల మీద పడుతుంది జారీ చేసే కౌంటర్ నిర్వహకులు రాతపూర్వకంగా ఆర్ ఎం దృష్టికి తీసుకుపోయిన ఏమాత్రం పరిష్కారం కాలేదు వృద్ధులకు వికలాంగులకు అందుబాటులో ఉండాల్సిన వీల్ చైర్ ఎక్కడో మూలన పడేశారు గత వారం కిందట మధ్యాహ్నం మూడు గంటలకు బెంగళూరు పోవాల్సిన అమరావతి ఏసీ ఎక్స్ప్రెస్ సాయంత్రం 6గంటలకు అవుతున్న రాలేదని బెంగళూరు చెందిన ప్రయాణికులు ఆందోళనకు దిగిన ఆర్టీసీ అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదు. గదుల టెండర్లలో అవినీతిమయం ఓఎస్ 33 ఫాస్ట్ ఫుడ్‌సెంటర్ 10X14 గది ఇచ్చారు కానీ అతను 10X10తో రెండు రూములు కబ్జా చేసి ఆక్రమించుకున్న సందర్భంలో పత్రికలలో వార్తలు రావడంతో ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. ఆరు నెలల కిందట స్రవంతి అనే దళిత మహిళకు పి 17ఏ ఐస్‌క్రీమ్ షాప్‌కు పి 17సి కూల్ డ్రింక్ షాప్‌ు టెండర్లు వేశారు అలాట్మెంట్ కాఫీ కూడా ఇచ్చారు ఆరు నెలల డిపాజిట్ కూడా కట్టారు గదులు చూపమని ఆర్టీసీ అధికారులను కోరితే ఇంతవరకు గదులు చూపెట్టకపోవడంతో కట్టిన డిపాజిట్లు టెర్మినేషన్ చేయడంతో టెండర్ వేసిన వారు అప్పులపాలై ఆర్థికంగా దివాలా తీశారు. ఆర్టీసీ టెండర్లు బహిరంగ వేలం ద్వారా టెండర్లు వేయాలని దుకాణదారులు కోరుతున్నారు బాడుగలు ఎక్కువ కావడంతో ఎమ్మార్పీ రేట్ల కన్నా మించి అమ్మాల్సి వస్తుందని షాప్ యజమానులు అంటున్నారు. కడప ఆర్టీసీ ఆర్ఎం పైన గతంలో పెద్ద ఎత్తున ఆరోపణలు రావడంతో జిల్లా ప్రజా ప్రతినిధులు డిఆర్సి సమావేశంలో బహిరంగంగా జిల్లా ఇన్చార్జి మినిస్టర్ సవితమ్మ దృష్టికి తీసుకుపోయారు తక్షణమే ఆర్ఎం ప్రభుత్వానికి సరెండర్ చేయమని ఆదేశాలు ఇచ్చిన కూడా ఆర్టీసీపై స్థాయి అధికారులు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారు. తినమే ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో పచ్చదనం పరిశుభ్రత ను పెంచి మౌలిక వసతులను పరిష్కరించాలని బస్టాండ్ వచ్చే ప్రయాణికులు కోరుతున్నారు

# రెండేళ్ళలో 330 అన్నదాన కార్యక్రమాలు

## హిమ వర్షిణి ఫౌండేషన్ ఫౌండర్ విజయలక్ష్మి



**కడప టౌన్ మేజర్ న్యూస్:** హిమ వర్షిణి ఫౌండేషన్ స్థాపించి రెండు సంవత్సరాలు విజయ వంతంగా పూర్తయిందని ఫౌండర్ గుండ్లకొండ విజయలక్ష్మి అన్నారు. ద్వితీయ వార్షికోత్సవం, కీ.శే హిమవర్షిణి 3వ వర్ధంతి సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రేమాలయ నిరాశ్రయుల నివాస వసతి గృహం నందు నిరాశ్రయులకు, వృద్ధులకు అన్నప్రసాదం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమంతో రెండేళ్ల కాలంలో దాతల సహకారంతో 330 అన్నప్రసాద వితరణ కార్యక్రమాల్ని చేపట్టి వేల మందికి స్వయంగా తయారు చేసిన ఇంటి భోజనాన్ని అందించామని తెలిపారు. హిమవర్షిణి ఫౌండేషన్ సేవా కార్యక్రమాల ద్వారా అందరి ఆశీస్సులు చూరగొన్నామన్నారు. సేవా కార్యక్రమాలు కొనసాగడానికి మా ఫౌండేషన్ సభ్యుల కృషి, సహాయ సహకారాలు గొప్పవని చెప్పారు. ఈ సందర్భంగా సభ్యులందరికి ధన్యవాదాలు తెలిపారు. వార్షికోత్సవ కార్యక్రమంలో హిమ వర్షిణి ఫౌండేషన్ సభ్యులు ఆర్టీసీ కానిస్టేబుల్ గుండ్లకొండ రవి, పుట్టా పురుషోత్తం, రెడ్డి లక్ష్మణ్, వెంకట సురేష్ బాబు, దామోదర్ ,టైలర్ రవి, మధు, మునిజ, కరీమున్నీసా, గుండ్లకొండ రాఘవేంద్ర, రమేష్ బాబు, శివయ్య పాల్గొన్నారు.

# ఎరువుల భారాన్ని రైతులపై మోపొద్దు

## వైఎస్ఆర్సీపి రైతు విభాగం ప్రధాన కార్యదర్శి మస్తాన్‌రెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:** ఎరువుల భారాన్ని రైతులపై మోపవద్దని వైఎస్ఆర్సీపి జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి ఎం. మస్తాన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం రసాయనిక ఎరువులు పెంచుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఎరువుల బస్తాను రూ.50 నుంచి రూ.265 వరకు పెంచిందన్నారు. ఎరువులపై రూ.265, 10-26-26 ఎరువులపై రూ.250 పెరిగినట్లు తెలిపారు. ఎరువుల ధరలు పెంచడం దారుణమన్నారు. డిమాండ్ లేని సమయంలో పెంచడం ఏమిటని రైతులు ఆవేదన చెందుతున్నట్లు తెలిపారు. దీనిపై సిఎం చంద్రబాబు కేంద్ర మంత్రిత్వ శాఖతో మాట్లాడి చర్యలు చేపట్టాలని కోరారు.

# విలక్షణ నటుడు 'కోటా' మృతికి సంతాపం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** తెలుగు చలనచిత్ర సీమలో విలక్షణ నటనతో తెలుగు ప్రేక్షకుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న కోటా శ్రీనివాసరావు మృతికి కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు. కోటా శ్రీనివాసరావు 750 చిత్రాలలో నటించి తొమ్మిది సార్లు నంది అవార్డులు పొందాలని, వారు శాసన సభ్యులుగా ఎన్నికై ప్రజలకు చేరువయ్యాలని వీరి సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ బిరుదుతో సత్కరించిందని తెలియజేశారు. కోటా శ్రీనివాసరావు లేనిలోటు ఎవరు తీర్చలేనిదన్నారు. కోటా శ్రీనివాసరావు 1999 సంవత్సరంలో ప్రొద్దుటూరులో జరిగిన సర్దార్ ఫ్రెండ్స్ అవార్డ్స్ వార్షికోత్సవ సభలో పాల్గొనడం జరిగిందని ఆ సందర్భంగా వారి చేతుల మీదుగా ఉత్తమ 'సాహితీ సేవారత్న' అవార్డును అందుకోవడం జరిగింది అని గుర్తు చేసుకొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబసభ్యులకు సంతాపం తెలియజేశారు.

# సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంచ్రశేఖర్



**కమలాపురం మేజర్ న్యూస్** కమలాపురం నియోజకవర్గంలోని సమస్యల పరిష్కార ధ్యేయంగా సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను చేపడుతున్నామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్ తెలిపారు ఆదివారం కమలాపురంలోని స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని. అదేవిధంగా కమలాపురం నియోజకవర్గంలో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలనారు. కమలాపురం పట్టణం లో అనేక సంవత్సరాలుగా కమలాపురం ప్రజలకు నెరవేరని కలగా ఉన్న రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలను ప్రస్తుత పాలకవర్గమైన ప్రారంభించాలన్నారు పట్టణంలోని అసంపూర్తిగా నిలిచి పోయిన డ్రైనేజి వ్యవస్థ ను పూర్తి చేయాలనారు నియోజవర్గంలోని వీరపు నాయన పల్లి మండలంలోని సర్వరాయ సాగర్ (నరెడ్డిశివరామిరెడ్డి) ప్రాజెక్టు సంబంధించి పంట కాలవలను తవ్వి తద్వారా రైతు పొలాలకు నీళ్లు ఇవ్వాలనారు. చెన్నూరు సుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభించాలని. కొప్పర్తి పారిశ్రామిక సమృద్ధి పనులను వెంటనే పూర్తిచేయాలనారు ఎన్నికల్లో వచ్చిన వాగ్దానాల మేరకు పట్టణాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇవ్వాలని ఆయన తెలిపారు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు డబ్బులివ్వాలని తెలిపారు

**సిపిఐ ఏరియా నూతన కార్యదర్శిగా నాగేశ్వరావు ఎన్నిక**

కమలాపురంలోని స్థానిక షాదిఖానా ఫంక్షన్ హాల్లో సిపిఐ కమలాపురం ఏరియా మహాసభలు జరిగాయి ఈ మహాసభల్లో నూతన కమిటీలు ఎన్నుకోవడం జరిగిందని. కమలాపురం ఏరియా కార్యదర్శిగా జి.నాగేశ్వరరావు. ఏరియా సహాయ కార్యదర్శి. టి.రామ్మోహన్‌రెడ్డి. పల్లవరప్రసాద్. ఎన్నుకున్నారు. 11 మంది కార్యవర్గ సభ్యులు 30మంది కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం జరి గిందనారు. నూతనంగా ఎన్నికైన కమలాపురం ఏరియా కార్యదర్శి నాగేశ్వరావు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఎన్నిక చేసిన పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్రకి జిల్లా కార్యవర్గ సభ్యులకు అభినందన తెలియజేస్తున్నాను పార్టీ అభివృద్ధి కోసం ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతూ శక్తి వంచన లేకుండా పార్టీ నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాయప్ప సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# రైతు శిక్షణా కార్యక్రమం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** శ్రీ వెంకటేశ్వర పశు వైద్య కళాశాల పశు పోషణ విభాగం వారు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి యొక్క జాతీయ వ్యవసాయ పరిశోధన యాజమాన్య సంస్థ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఎస్సీ వర్గానికి చెందిన రైతులకు సుస్థిర గ్రామీణ జీవనోపాదిలో పాడి పరిశ్రమ యొక్క ఆవశ్యకత అను అంశంపై ప్రొద్దుటూరు పశు వైద్యకళాశాల నందు జులై 22 నుంచి 26 వరకు ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిక్షణలో పాడి పశువుల పెంపకం, పోషణలో మెలకువలు,వ్యాధులు, నివారణ, పాలపదార్థాల ద్వారా జీవనోపాధి, ప్రభుత్వ పథకాలు, క్షేత్ర పర్యటన ఇతర అంశాలు ఉంటాయని వివరించారు. ఇందులో పాల్గొనాలకునే రైతులు, గ్రామీణ నిరుద్యోగ యువత ఈనెల 17వ తేదీ బుధవారం లోపు డాక్టర్ రాజకిషోర్ ని 8309339877 ద్వారా సంప్రదించి పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. ముందుగా పేరు నమోదు చేసుకున్న వారికి మాత్రమే ఇందులో పాల్గొనే అవకాశం ఉన్నదని వివరించారు.

# రాష్ట్రంలో ఉన్నత విద్య పడకేసింది

## ఫీజ్ రీయింబర్స్మెంట్ బకాయిలు పేరుకుపోయాయి : తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** నిధులు, సిబ్బంది కొరత కారణంగా రాష్ట్రంలో ఉన్నత విద్య నిర్వీర్యమైందని, పడకేసిందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 విశ్వ విద్యాలయాలు ఉండగా 9 విశ్వ విద్యాలయాలకు వైస్ ఛాన్సలర్లు లేరన్నారు. దాదాపు 474 ప్రొఫెసర్లు, 859 అసోసియేట్ ప్రొఫెసర్లు, 2147 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. జిల్లాలోని యోగివేమన విశ్వవిద్యాలయంలో 36 ప్రొఫెసర్లు, 42 అసోసియేట్, 82 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు వెల్లడిం చారు. 2008 నుంచి నియామకాలు లేవని, దీంతో ఉన్నత విద్యలో నాణ్యత ప్రమాణాలు క్షీణించాయని తెలిపారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్, మెస్ చార్జీల కింద రూ. 6400 కోట్లు బకాయిలు పేరుకుపోయినట్లు వివరిం చారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇబీసి వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించాలనే ఉద్దేశంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకాలను ప్రారంభించిందన్నారు. దీనిని వర్తించకుండా గత వైకాపా ప్రభుత్వం జీఓ 77 జారీ చేసినట్లు తెలిపారు. ఖాళీగా పోస్టులు, పెండింగ్ బకాయిలు, జీఓ 77 రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ధృవకుమార్ రెడ్డి, సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, వెంకటేష్ పాల్గొన్నారు.

**కోటా మృతి విచారకరం..**

విలక్షణ నటుడు, మాజీ ఎమ్మెల్యే కోటా శ్రీనివాసరావు మృతి విచారకరమని తులసిరెడ్డి అన్నారు. తెలుగు ప్రేక్షకుల మనసుల్లో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# తప్పిపోయిన చిన్నారులు తల్లిదండ్రులకు అప్పగింత




**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అశోక్ నగర్ లో తప్పిపోయిన ఇద్దరు చిన్నారులను ఎస్ఐ రాజరాజేశ్వర్ రెడ్డి వారి తల్లిదండ్రులకు అప్పగించారు, ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా బెలగల్ గ్రామానికి చెందిన బోయ వెంకటేష్ కుటుంబం జీవనోపాధి నిమిత్తము కడప నగరానికి వలస వచ్చి అశోక్ నగర్ ప్రాంతంలో నివాసం ఉంటూ పనులకు వెళ్లేవారని ఆయన అన్నారు, పిల్లలు తల్లిదండ్రులు సాయంత్రం ఇంటికి వచ్చేసరికి తమ పిల్లలు బోయ అశోక్, బోయ శారద, అనే కనిపించకపోవడంతో చుట్టు పక్కల గాలించి చివరకు శనివారం స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేశారన్నారు వెంటనే ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టామన్నారు. చివరికి పిల్లలు పట్టుకొని వారి తల్లిదండ్రులకు అప్పగించామన్నారు, కార్యక్రమంలో సీఐ ఓబులేసు ఎస్సై రవి కుమార్ హెడ్కానిస్టేబుల్ శివకుమార్ పాల్గొన్నారు,

# పేరుకే నగరం...సిటీ బస్సులు దూరం



**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** కడప నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రవాణా సౌకర్యాలు విస్తరించాల్సిన అవసరం ఉంది, ప్రస్తుతం సిటీ బస్సులు అందుబాటులో లేక ప్రజలు అధిక మొత్తలు చెల్లిస్తూ ఆటోలపై ఆధారపడుతున్నారు, ప్రభుత్వం త్వరలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపడుతుందని నేతలు ప్రకటిస్తున్నారు, ఈ నేపథ్యంలో సిటీ బస్సులు అవసరం ఎక్కువగా ఉందని నగరవాసులు కోరుతున్నారు, కడప నగరపాలక సంస్థ హెూదా సంతరించుకొని సంవత్సరాలయింది, అయినప్పటికీ దానికి తగిన సౌకర్యాలు సమకూర లేదు, కడప నగరం చుట్టూ పది కిలోమీటర్ల పరిధిలో అనేక గ్రామాలు కార్పొరేషన్లో విలీనమయ్యాయి, వాహనాల రద్దీ పెరిగింది, చుట్టు పక్కల గ్రామాల నుంచి నిత్యం నగరానికి వేల సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు, సిటీ బస్సులు లేక పోవడంతో ఆటోల మీద ఆధారపడాల్సి వస్తుంది ఉదాహరణకు కడప నుండి చిన్న మాచపల్లి శేషయ్య గారి పల్లె ఆలంకానిపల్లె, రిమ్స్ ఇందిరానగర్, తెలుగు గంగ కాలనీ, పెద్ద ముసలి రెడ్డి పల్లె అంగడి వీధి, గ్రామాలకు వెళ్లాలంటే ఆటోకు దాదాపు 100 రూపాయల నుండి 50 రూపాయల వరకు చెల్లించాలి, సర్వీస్ ఆటో అయితే రూ 30 డిమాండ్ చేస్తున్నారు, రాత్రిపూట కడప నగరంలో అనేక షాపింగ్ మాల్లో పని ముగించుకొని ఆయా గ్రామాలకు చేరుకోవాలంటే ఆటోలలో వెళ్లడం కష్టం అవుతుందని చాలామంది వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,

**ఇప్పటికైనా దయ చూపండి**

కడప నగరవాసులు దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న సిటీ బస్సులు సమస్యను ప్రభు త్వం దృష్టికి త్వరగా తీసుకెళ్లి పరిష్కార మార్గంగా ప్రయత్నం చేయాలని నియోజవర్గ ఎమ్మెల్యే మాధవి రెడ్డిని నగర ప్రజల కోరుతున్నారు, చుట్టుపక్కల గ్రామాల నుంచి బతికేం దుకు కడప నగరంలో అనేక షాపింగ్ మాల్లో పనిచేసుకొని రాత్రి ఇంటికి వెళ్లాలంటే మహిళలు చాలా ఇబ్బం దులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సిటీ బస్సుల కలను సహకారం చేస్తారని వారి ఆశాభావం వ్యక్తం చేశారు,

# రాయలసీమ స్థాయి చెక్కభజన పోటీలో గుడిమే సుదర్శన్ బృందానికి ప్రథమ బహుమతి

## మెమెంటో బహుకరించిన నిర్వాహకులు



**కలసపాడు మేజర్ న్యూస్:** రాయలసీమ స్థాయి చెక్కభజన పోటీలలో ప్రథమ బహుమతి పొందిన కలసపాడు మండలం పుల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన భజన గురువు గుడిమే సుదర్శన్ గోపవరం మండలం బుచ్చనపల్లి గ్రామంలో గురు పౌర్ణమి సందర్భంగా. ఏర్పాటు చేసిన చెక్కభజన పోటీలు.. ప్రఖ్యాతిగాంచిన సాయిబాబా గుడి యందు. రాయలసీమ చెక్కభజన పోటీలు నిర్వహించడం జరిగినది. ఇందులో పది చెక్కభజన బృందాలు పాల్గొన్నాయి. ఆ 10 బృందాలు చే ప్రతిభ ను కనపరిచిన బృందానికి మొదటి బహుమతి ఇవ్వడం జరిగింది కలసపాడు మండలం పుల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన భజన గురువు గుడిమే సుదర్శన్ బృందానికి మొదటి బహుమతిగా 50,000 అందించడం జరిగింది గతంలో కర్నూలు జిల్లాలోని బుద్ద వెంగళ్రెడ్డి నిర్వహించిన పోటీలలో పాల్గొని ప్రతిభను కనపరిచి తన బృందం విజయం సాధించారు మండలంలో ఇలాంటి గురువు ఉండడం ఇలాంటి బహుమతులు గెలవడంతో మా కలసపాడు మండలానికి ఈ గౌరవం దక్కిందని బద్వేల్ నియోజకవర్గంలో ఇలాంటి పోటీలలో ఇంకా మరెన్నో పాల్గొని మన మండలానికి ఇంకా బహుమతులు తేవాలని మండలం తో పాటు డివిజన్ పరిధిలో జిల్లా రాష్ట్ర స్థాయిలో పేరు తెచ్చుకున్న మా భజన గురువు గుడిమే సుదర్శన్ సేవలు ఓర్పు నేర్పుతో పాటు మంచి కళా కరుడుగా పేరు తెచ్చుకున్న భజన గురువు గుడిమే సుదర్శన్ సేవలు అభినందనీయం అని ఆంధ్ర ప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర వెల్ఫేర్ సెక్రటరీ ఒద్దెపోగు యోహాను, కలసపాడు మండల సిపిఐ కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్ మండల కళాకారులు గురువులు బంధువులు మిత్రులు స్నేహితులు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో అవార్డులు అందుకునే విధంగా ప్రత్యేక కృషి చేయాలని కోరుకుంటున్నామన్నారు.

# కులం పేరుతో రాజకీయాలు చేయడం తగదు

## టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి తోట శేషయ్యరాయల్



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** బలిజ కులం పేరు చెప్పి రాజకీయాలు చేయడం తగదని జిల్లా తెలుగు యువత తోట శేషయ్య రాయల్ విమర్శించారు. ఆదివారం మండలం పరిధిలోని కాన గూడూరు గ్రామంలో మాట్లాడుతూ కడప కర్నూలుజాతీయ రహదారి ప్రక్కన వున్నా డాబా నగరి శ్రీకాంత్ అనే వ్యక్తి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ప్రభుత భూమిని అన్యాక్రాంతంగా ఆక్రమించి, సదరు స్థలం నందు డాబాను నడుపుతున్నారు. సదరు సంబంధింత మండల అధికారులు, చట్ట విరుద్ధం అని, డాబా నడిపే వ్యక్తులకు నోటీసులు ఇచ్చి కూల్చడం జరిగినది అని శేషయ్య తెలిపారు.కానీ కొందరు వ్యక్తులు అనవసరంగా కులం ముసుగుతో రాద్దాంతం చేసి సమస్యను పక్క దారి పట్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. కులం పేరుతొ వై.సి.పి. పార్టీ కొమ్ము కాయడం మంచి పద్ధతి కాదని తెలియజేయడమైనది. డాబా పక్కన వాహనాలు నిలబడడం వలన అక్కడ చాలా ప్రమాదాలు జరిగినవి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వివరిస్తున్న అతనికి కొమ్ము కాయడం మంచి పద్ధతి కాదని తెలియజేయడమైనది. మా నాయుకులు పుట్టా సుధాకర్ యాదవ్ మైదుకూరు నియోజకవర్గం ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్న వ్యక్తి సుధాకర్ యాదవ్ అన్నారు. అటువంటి నాయకుని పై నిందారోపణలు చేయడం మంచి పద్ధతి కాదని వారు తెలిపారు. బలిజ వర్గానికి నియోజకవర్గంలో నామినేట్ పదవులు చాలా ఎక్కువగా ఇవ్వడం జరిగిందన్నారు. ఎక్కడో కుర్చుని వాస్తవాలు తెలియకుండా మాట్లాడడం మంచిది పద్ధతి కాదని శేషయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సీతారామయ్య, వరదయ్య,పెద్ద మీరావలి తదితరులు పాల్గొన్నారు

# 10 నుంచి 16 వరకు ద్వితీయ వార్షిక రక్తదాన వారోత్సవాలు

**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** కడప జిల్లా స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల జూలై 10 నుంచి జూలై 16 వరకు నిర్వహిస్తున్న ద్వితీయ వార్షిక రక్తదాన వారోత్సవాలు విజయవంతం చేయాలని అగాఫే ఫౌండేషన్ చైర్మన్ జాన్ పత్రికా ప్రకటనలో తెలియజేశారు. వారం రోజుల పాటు నిర్వహించే రక్తదాన శిబిరాల్లో భాగంగా జులై 15 వ తేదీన యర్రగుంట్ల ప్రభుత్వ డిగ్రీ కాలేజ కాలేజ్ నందు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నాము అని తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు, వ్యాపారస్తులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొని రక్తదానం చేయవల సిం దిగా కోరారు. పూర్తి వివరాలకు 9440882991 సంప్రదించాలని పేర్కొన్నారు.

# మహానటుడు “కోటాకు శ్రద్ధాంజలి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** “మహానటుడు, “హాస్యనట రత్న” కోటశ్రీనివాసరావు మరణం మొత్తం తెలుగు జాతిని శోకసముద్రంలో ముంచి వేసిందని రిటైర్డ్ తెలుగు టీచర్ మూలె రామ మునిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన నవరస నటనా సార్వభౌముడై, నిత్యం నవ్వుల జడివానలో ముంచేత్తాడన్నారు. కోట శ్రీనివాసరావుతో 2011 సంవత్సరం జూలై నెల 2,3,4, తేదీలలో ఉత్తర అమెరికాలో జరిగిన తెలుగు మహాసభల సంబరాలలో కలిసి పాల్గొన్నానని పేర్కొన్నారు. కోట శ్రీనివాసరావు కారణ జన్ములై సినీరంగానికి చెదరని సేవా చేశారన్నారు.

# విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి దుర్మరణం



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ మండలంలోని నంది మండలం గ్రామ సమీప పొలాలలో ఓ వ్యక్తి విద్యుత్ షాక్‌కు గురై మరణించడం గ్రామంలో కలకలం రేపుతోంది.. వివరాలలోకి వెళితే గ్రామానికి చెందిన జాకీర్ పొలంలో కరెంటు తీగలు తగులుకొని శివ అనే వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు.... ఇండ్లొల్ల ఓబులేసు,(వయసు 23) యానాది కులానికి చెందిన వ్యక్తి. వ్యవసాయ కూలీ. నడింపల్లి గ్రామం చక్రాయపేట మండలానికి చెందిన ఇతను నంది మండలం లోనీ తన పిన్ని కుమారుడైన శివ అనే అబ్బాయి తో కలిసి శనివారం రాత్రి 8:30 గంటల సమయంలో పక్షులు,,కుందేళ్ళు పట్టే నిమిత్తం వెళుతూ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగులుకొని శివ అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసు వారు మృతుడిని రిమ్స్ ఆసుపత్రికి శవ పరీక్ష నిమిత్తం పంపడం జరిగింది... ఇక అసలు విషయానికి వస్తే,, యానాది ఎరుకల కులాలకు చెందిన కొద్దిమంది వ్యక్తులు రాత్రి సమయంలో కుందేళ్ళు, ఇతర వన్య ప్రాణుల వేట నిమిత్తమై వెళుతున్న సందర్భంలో రైతుల పొలాలను దాటు కుంటూ వెళుతూ ఉండటం సహజం. ఆ సమయంలో పొలాల యజ మానులు తమ పంట రక్షణకై వేసుకున్న విద్యుత్ తీగలు వీరికి తగల టం ప్రాణాలు కోల్పోవడం సహజంగా కనిపిస్తోంది.. ఈ విషయంపై విద్యుత్ అధికారులు పంట యజమానులకు అవగాహన కల్పించి ఇలాంటి దుర్ఘటనలు జరిగితే పోలీస్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడం తప్పనిసరిగా కనిపిస్తోంది. ఈ విషయంపై నంది మండలం విద్యుత్తు ఏఈ. ఎం.నవనీతను చరవాణి లో సంప్రదించగా, ఇప్పటికే పలుమార్లు పొలాలకు చెందిన రైతులకు కౌన్సిలింగ్ ఇచ్చి ఇకపై ఇలాంటి ఘటనలు తలెత్తితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించినట్లు తెలిపారు.

# మంటల స్నానం పుస్తకానికి పల్లా జాతీయ పురస్కారం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** హైదరాబాద్ కు చెందిన ప్రముఖ రచయిత, సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ రచించిన మంటల స్నానం పుస్తకానికి పల్లా జాతీయ పురస్కారం లభించింది. ఆదివారం స్థానిక అగస్త్యేశ్వరాలయంలోయువసాహితీ (సాహితీ సేవా సంస్థ) ఆధ్వర్యంలో నిర్వాహకులు పల్లా కృష్ణ ఏర్పాటు చేసిన పురస్కారసభలో ఆయనకు ఈ పురస్కారం సన్మానంతో అందజేశారు. ప్రముఖ న్యాయవాది సి.వి.సురేష్ పుస్తక సమీక్ష చేశారు. కార్యక్రమంలో సభాధ్యక్షునిగా కొమ్మిశెట్టి మోహన్, కొనిరెడ్డి ఫౌండేషన్ అధినేత కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చదువుల బాబు, రచయిత దస్తగిరి, సాహిత్యా భిమానులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

## భవన నిర్మాణ కార్మిక శక్తి పోరాట యూనియన్ అధ్యక్షుడు కే.ఓబులేష్



**చెన్నూరు మేజర్ న్యూస్:** భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని అసంఘటిత రంగ మరియు భవన నిర్మాణ కార్మిక శక్తి పోరాట యూనియన్ అధ్యక్షుడు కే.ఓబులేష్ అన్నారు. ఆదివారం ఆయన ఆధ్వర్యంలో చెన్నూరులో మండలంలోని కార్మికుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు పనులు లేక కుటుంబ పోషణలు జరగక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని పనులు లేని కారణంగా వారి కుటుంబాలు మెరుగుపడడం కోసం ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పటిష్టం చేసి కార్మికులకు అందించాల్సిన సంక్షేమ పథకాలను అందించాలని కోరారు. అలాగే కార్మికులకు ఉన్న హక్కులు ఏవైతే ఆడపిల్లల పెళ్లి కానుక విషయంలో గత ప్రభుత్వం లక్ష రూపాయలు మంజూరు చేస్తామని చెప్పి కార్మికులకు అబద్ధపు హామీలు ఇస్తూ వారిని ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటుంది తప్ప వారికి ఉన్న హక్కులు ఏవైతే ఉన్నాయో పింఛను మంజూరు చేయాలనీ అలాగే కార్మికుల పిల్లలకు వారు చదువుకున్న చదువును బట్టి ఏదో ఒక ఉద్యోగ అవకాశం ప్రభుత్వం వారు కల్పించవలసిందిగా గత ప్రభుత్వము కార్మికులకు చేసినటువంటి అన్యాయము ఈ ప్రభుత్వము చేయకుండా కార్మికులకు తగు న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశం లో కార్మిక నాయకుడు మస్తాన్, సుబ్బరాయుడు, శివ, సంజీవ రాయుడు, జిలాన్, శివన్న, సీఎం షరీఫ్, కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా మస్తాన్ స్వామి వారి పీర్ల పండుగ

**పులివెందుల మేజర్ న్యూస్** మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే పీర్ల పండుగ మహోత్సవంను స్థానిక వెంకటా పురంలో గ్రామస్తులు అందరూ కలిసికట్టుగా వివిధ వేషధారణలతో, మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో నిర్వహించడం జరి గింది. గ్రామస్తులతో పాటుగా వివిధ ప్రాంతాలనుండి వచ్చి చక్కెరను చదివింపు లుగా ఇచ్చి స్వామి వారిని దర్శించు కోవడం జరిగింది. భక్తులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలే

## ఎర్రగుంట్ల సీఐ నరేష్ బాబు



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా రోడ్డుకు అడ్డంగా వస్తువులు షాపులు పెడితే చర్యలు తీసుకుంటామని ఎర్రగుంట్ల సీఐ నరేష్ బాబు తెలియజేశారు. ఆదివారం సాయంత్రం మండల పరిధిలోని చిలంకూరు గ్రామంలో ఫుట్ పెట్రోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డుకు అడ్డంగా షాపుల యజమానులకు అవగాహన కల్పించారు. ప్రయాణికులకు పాదాచారులకు, వాహనాలకు ఇబ్బంది కరంగా రోడ్డుకు అడ్డంగా వస్తువులు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఫుట్ పెట్రోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. షాపు యజమానులు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా తమ షాపులను నిర్వహించుకోవాలని సూచించారు.

# విభజన హామీల సాధన కోసం 18న చలో ఢిల్లీ

## డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్




**కమలాపురం మేజర్ న్యూస్** కేంద్ర ప్రభుత్వం విభజన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో 18న ఛలో ఢిల్లీ నిర్వహించడం జరుగుతుందని నిరుద్యోగ యువత పాల్గొని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. ఆదివారం కమలాపురం నందు ఛలో డిల్లీ పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కు విభజన హామీలు అనేకం ఇచ్చారని కానీ నేటికి అవి అమలు దిశకు చర్యలు చేపట్టడం లేదన్నారు. ముఖ్యంగా విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పారు కానీ ఇప్పుడు అది ముగిసిన అధ్యయమని అంటున్నారు. హోదా ఇవ్వక పోవడానికి కేంద్రానికి ఉన్న అడ్డంకులు ఏమిటని ప్రశ్నించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సెయిల్ ఆధ్వర్యంలో కడప ఉక్కును నిర్మిస్తామని హామీ ఇచ్చారు కానీ గడిచిన ఇన్ని పార్లమెంటు సమా వేశాలులో కడప ఉక్కుకు ఎందుకు నిధులు కేటాయించలేదని అన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం కడప ఉక్కు పైన ముందడుగు వేయడాన్ని స్వాగతిస్తున్నామని కానీ కేంద్రం ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించాలని ఇది మన హక్కు అన్నారు. కడప ఉక్కు ఆంధ్రుల హక్కు అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కేంద్రం భాగస్వామ్యంలో కీలక భూమిక పోషిస్తున్న తరుణంలో ఇదే సరైన సమయం అని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి విభజన హామీలు అమలుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం అన్నారు. 18నడిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే మహాధర్నాలో యువత పాల్గొని జయప్రదం పిలుపు నిస్తున్నామని అన్నారు. జిల్లా కమిటీ సభ్యులు ఎల్లయ్య, నాయకులు నరసింహ, మహేష్, సన్నీ, పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీల ప్రవేశాలకు రెండోదశ జాబితా విడుదల

**వేంపల్లె మేజర్ న్యూస్:** ఆర్జియూకేటీ పరిధిలోని నాలుగు ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాలకు సంబంధించి రెండోదశ ఎంపిక జాబితాను అధికారులు ఆదివారం విడుదల చేశారు. మొదటి దశలో మిగిలిన సీట్లుతో పాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ 20, వికలాంగులకు 179, సాయుధ దళాల కింద 80 సీట్లు కలిపి మొత్తం 907 సీట్లుకు విద్యార్థులను ఎంపిక చేశారు. ఇడుపులపాయలోని ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీకీ ఎంపికైన విద్యార్థులకు ఈనెల 17న క్యాంపస్లో ప్రవేశ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. నూజివీడు, శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ఐటీలకు ఎంపికైన విద్యార్థులకు ఈనెల 17న నూజివీడు క్యాంపస్‌లో ప్రవేశ ప్రక్రియ ఉంటుంది. మొదటి దశలో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఈనెల 14 నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి. మొదటిదశ తర్వాత మిగిలిన ఖాళీలను దృష్టిలో ఉంచుకుని అంతర్గత బదిలీలు నిర్వహించామని, ఈ ప్రక్రియ ద్వారా 384 మంది విద్యార్థులు లబ్ది పొందారన్నారు. ఎన్సీసీ కోటా కింద 40, క్రీడా కోటా కింద 20 సీట్లకు గాను ఎంపిక ఫలితాలను వచ్చే వారం విడుదల చేయనున్నారు.

# విభిన్న పాత్రల 'కోట' : మహమ్మద్ అలీ ఖాన్



**కడప ఎడ్యుకేషన్ మేజర్** న్యూస్ విభిన్న పాత్రలకు శిఖర సమాన స్థాయిలో ' కోట ' లాగా సినీ చరిత్రలో కోటా శ్రీనివాసరావు నిలిచిపోయారని ఆది వారం ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ సంతాపం తెలిపారు. తెలుగు సినీ పరిశ్రమలో విభిన్నమైన పాత్రలు పోషించిన ఘనత సొంతం చేసుకున్నారని కొనియాడారు. నవ్వులు చిందించే కమెడియన్ గా, దడ పుట్టించే విలన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో పాత్రలు చేసి ప్రేక్షకులను మెప్పిం చారని గుర్తు చేశారు. తెలుగు చిత్ర పరిశ్ర కోట లాంటి గొప్ప నటుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి నటుడు తెలుగు చిత్ర పరిశ్రమకు లభిస్తారా అనే స్థాయిలో శ్రీనివాసరావు కీర్తి ప్రతిష్టలు సొంతం చేసుకున్న రన్నారు.